కథానిక

# విరహానికి పూర్వకథ

ఇచ్ఛాపురపు జగన్నాథరావు

"ఈ విషయంలో నీ ఉద్దేశం ఏమిటో బోధపడదోయ్."

చదువుకుంటూన్న గోపాలం ఒకసారి ముఖం ఎత్తి కాస్త తీక్షణంగా నారాయణ ముఖంలోకి చూశాడు. బహుశా అతనికోపం "ఆవిషయం" గురించి నారాయణ ప్రస్తావించేదనికన్న తన చదువునించి తన అవధానాన్ని భంగం చెయ్యడమే అయిఉంటుంది. నిజానికి గత పావుగంటనించీ నారాయణ ఏదో లెక్చర్ కొడుతూనే ఉన్నా అది తన కర్ణరంధ్రాలు దాటిపోలేదు. ఇంత సీరియస్‌గానూ అదోలాగ ఓటమిని అంగీకరిస్తూన్నట్టు నారాయణ అనే సరికి గోపాలం ఆ విషయంలోకి ఈడ్చబడకుండా ఉండలేక పోయాడు. పుస్తకాన్ని జాగ్రత్తగా టేబిల్ మీద పడేసి నెమ్మదిగా అన్నాడు—"ఏ విషయంలో నోయ్?"

నారాయణకి ఇప్పుడు తెలిసింది. గత పావుగంటనించీ తాను చెప్తున్న విషయమంతా గాలిపాలని. అసలు గోపాలం స్వభావమే అంత. ఏ పుస్తకమైనా చదవడం మొదలుపెడితే ఇంక యితర విషయాలు పట్టించుకోడు. అంచేత శాంతంగానే అన్నాడు:

"నాకూ నీకూ వాదన ఇంకే విషయంలో?"

గోపాలం తనకి తాను రంగంలోకి దిగదెప్పుడూ. నారాయణ చెప్పబోయే విషయంలోకి తనకి తానై దిగడం అతనికి మరీ ఇష్టం లేదు. అంచేత మళ్ళా అన్నాడు మామూలు ధోరణిలో-

"ఇల్లు మార్చే విషయమా? నీఇష్టం అని ఇంతకు ముందే చెప్పాగా?"

"ఆవిషయం కాదోయ్! అందుకు నిన్నడగక్కరలేదని నాకు తెలీదూ?"

"ఇంకేముంది? నా ఖర్చు విషయమా? ఈ నెలనుంచీ చాలా ఖర్చులు మానుకుంటూనే ఉన్నాను."

"అది కాదోయ్! ఈవేళ మీ నాన్నగారు ఉత్తరం వ్రాశారు."

"ఎవరికి?"

"నాకు."

"ఏమిటి విశేషం?"

"కొత్త విశేషాలేమిటి వస్తాయ్? నీ వివాహం విషయమై నిర్ధారణకి రావాలంటా రాయన. పాపం మూడు పేజీల గ్రంథం వ్రాశారు. ఏదో నామాట నువ్వు జవదాటవనీ - గోపాలం, ఈ విషయంలో ఇలా చెయ్యి- అంటే భయభక్తులతో చేస్తావనీ ఆయన ఉద్దేశ్యం."

"ఇప్పుడలాగ కాదన్నానా? ఏం చెయ్యమంటావు నన్ను? నీ యిష్టమొచ్చిన సినిమాకి పద - నేటినించి నువ్వు బాగుందన్న ఏ ఫిల్మునైనా నేను తిడితే అనుపానీ. రూమ్ మాటా? అది నీ యిష్టమే నన్నాను. ఇక నీ గీసినగీటు దాటనని."

నారాయణకి అలవాటే గోపాలంతో సంభాషణ. వివాహం విషయం ఎత్తితే ఎలాగో ఓలాగ హాస్యానికి దింపి తన ఉద్దేశ్యం చెప్పతిప్పడం, అందుకని సగంలో ఆపి అన్నాడు కాస్త నవ్వుతూ:

"అలా ఆగవోయ్... నేనడిగే ప్రశ్నకి సమాధానం చెప్పు."

"సరే- అడుగు- చెప్పగా నా జీవితమంతా నీ అధీనమని ?"

"వివాహం మాట ఏమిటంటావు ?"

"ఏమిటనమంటావు ?"

"చేసుకుంటానను."

"నాకు నచ్చేపిల్ల దొరక్కపోయినానా?"

"అలాగ నేనెందుకంటాను ? నీకే పిల్ల నచ్చిందో చెప్పు."

"నా కిప్పటివరకూ ఏపిల్లా నచ్చలేదు. ఉన్నమాటే నీతో చెప్తున్నాను- నచ్చనిదే నేను ఎవర్నీ వివాహమాడ దలచుకోలేదు."



'విజయకుమారి' తమిళ చిత్రంలో ఏ. కె. సరస్వతి

"ఆడేమున్న మాటోయ్! ఇంతమంచి పిల్లల్ని చూశావా. ఒక్కర్తే దక్కుతేనంటావ్....వాడి ఎవర్తైనా ప్రేమించావా?"

"నేను ఇవ్వాళ్ళి కాదోయ్ ప్రేమలో పడి నానికి. అదంతా సంగతి చెప్తాను విను....అమ్మాయికి అసాధారణమైన సౌందర్యం ఉంటేనే గాని నేను పెళ్ళాడదలచుకోలేదు. అలాంటి అమ్మాయి నాకు ఇప్పటివరకూ దొరకనూ లేదు! నీ దృష్టిలో ఎవరైనా ఉంటే చెప్పు. పెద్దవాడివి. నీ అభిప్రాయం ఆమెని పెళ్ళాడేస్తాను."

"నీకంటికి అందంగా ఉండటం అంటే నీ భావాలకంటి బిగిరావాలిలాగ ఉంది."

"నాకు వివాహయోగం ఉంటే తప్పకుండా దొరుకుతుంది."

"దొరకకపోతే?"

"పెళ్ళి మానేస్తాను."

"పాతికేళ్ళు దాటిపోతున్నాయి.....నువ్వు కనుక శేషాద్రి గారి కొడుకువా?"

"నేను విన్నాన్లే."

"వాళ్ళమ్మాయి కూడా. ఇక్కడే చదువుకుంటూందట. చాలా అందంగా ఉంటుంది. ఆమె నీకు నచ్చకపోతే వివాహం ప్రసక్తే లేదు మహోత్తరం."

"అదేమిటో! ఏమో పెళ్ళి కాకుండా ఉన్నావేం. ప్రశ్నకు సమాధానం చెప్పవేం? సాయంత్రం ఆమెని చూపెట్టు- నాకు నచ్చితే చెప్తాను."

"అలాగే. సాయంత్రం వస్తాను. సిద్ధంగా ఉండు."

నారాయణ వెళ్ళిపోయాడు. గోపాలం, నారాయణా చాలా దగ్గర మిత్రులు. బంధువులా అన్యోన్యమైన ప్రేమతో కట్టి పడేస్తుంటే వాళ్ళిద్దరు చక్కని స్నేహితులు. నారాయణకి కుమారుడు నలభై సంవత్సరాలుంటాయి. సుమారుగా వకీలు చేస్తున్నాడు. గోపాలం బి. ఏ. కి చదువుతున్నాడు. గోపాలం తండ్రి మంచి ఆస్తిపరుడు. తల్లి చనిపోయింది. తోబుట్టువులు ఎవ్వరూ లేరు. తను చనిపోయేలోగా కుమారుడి వివాహం చూడాలని అందరు వృద్ధుల లాగా ఆయనకీ ఒక కోరిక-గోపాలానికి 'అపూర్వ' సౌందర్యవంతురాలిని వివాహం చేసుకోవాలని ఉద్దేశ్యం.

గోపాలం తండ్రిగారికి నారాయణ అంటే చాలా గౌరవం అభిమానములూను. కుమారుణ్ణి వినా నాటికి నమ్ముతునేగా చెయ్యడం అతనికి చేతనవుతుందని పెద్ద నమ్మకం అయనకి. వివాహానికి గోపాలం దొరాకట్టేమాట కూడా ఆయనకు తెలియడం నారాయణద్వారానే.

నారాయణకి ప్రాణ ప్రతి ఉత్తరంలోనూ అయన గోపాలం వివాహ విషయంలో తన కన్నా తొందరని వ్యక్తపరుస్తూండేవారు. ఇవాళ వచ్చిన ఉత్తరంలో నారాయణని ఎలాగైనా కలిపించుకోగా గోపాలాన్ని వివాహానికి సంసిద్ధుడుగా చెయ్యాలని చాలా ప్రాధేయంగా వ్రాశారు. ఓ అరగంట వాదించి నారాయణ శేషాద్రి శర్మగారమ్మాయిని చూడటానికి గోపాలాన్ని సమ్మతింపచేశాడు.

శేషాద్రి గారిది గోపాలం వివాహిత స్థలమే. నారాయణ ఒకసారి శర్మగారమ్మాయిని చూచి ఆమె ఫలానా అని తెలిసికొన్నాడు. పిల్ల చాలా చక్కనిది. ఆస్తిగల సంబంధం. గోపాలం తండ్రిగారి ఉద్దేశ్యంలోనూ ఆ సంబంధానికి యోగ్యతంగా ఉంది. అందుచేత నారాయణ గోపాలానికి ఆ సంబంధం 'రికమెండ్' చేశాడు.

సాయంత్రం నారాయణ గోపాలాన్ని శకుంతలని చూడడానికి తీసుకువెళ్లాడు. గోపాలం అతన్ని ఓపరకుకి తప్పించాడు. పెళ్ళిచూపులకి లాగ ఉండకూడదు నాన్న చెప్పడం అది. నారాయణ తనమాట నిలబెట్టుకున్నాడు.

"కూర్చునేలోగా మా గోపాలానికి ఒకసారి మిమ్మల్ని చూపి పరిచయం చేద్దామని, నేనూ వచ్చి చాలాకాలం అయినది-చూసిపోదాం అని వచ్చాము" అన్నాడు శకుంతల తల్లితో.

"సరే. అలాగే(?) కూచోండి. గోపాలాన్ని చూడాలని చాలాకాలంనుంచి అనుకుంటున్నాను... మీతో చెప్పాలనుకుంటూనే ఉండిపోయాను..." అని శకుంతలని కేకవేసింది కాఫీ తెమ్మని.

గోపాలం శకుంతలని చూశాడు.

అందాల వెన్నెలలారబోసే చంద్రుడిని మనస్సులో పరిచయం చేసికొన్నాడు.

మనోఫలక చిత్రిత పరమసౌందర్యరేఖా కారి ప్రతి సన్నిధిని ఏ సముద్రంలో విసరేదో... శకుంతల సన్నిధానానికి సమ్మోహితుడై పోయాడు... పాపం!

* * *

"శేషాద్రి గారి అమ్మాయిని వివాహం చేసుకోడానికి గోపాలం అంగీకరించాడు" అని మరునాటి టపాలో గోపాలం తండ్రికి వ్రాసి శకుంతల తల్లిగారితో మరుమారుగా అన్ని విషయాలూ నిర్ధారణ చేసికొన్నాడు నారాయణ.

సంతోషించిన గోపాలం తండ్రి అంతవార్థక్యంలోనూ అన్నీ పనులూ ఓపికగా చేసి మూడు నెలల తరువాత ముహూర్తం నాటికి సిద్ధపడ్డాడు.

* * *

వివాహ మంటపం విచిత్రంగా అలంకరింపబడింది. మంగళతూర్యనాదాలు బంధువులతో నిండిన మందిరాన్ని ఉత్సాహంగా ప్రతిధ్వనిస్తున్నాయి.

ఒకగంట గడిచింది - వివాహం అయిపోయింది.

అప్పటిదాకా సహస్రముఖం చూడని వరుడు అప్రయత్నంగా ఆ ముఖంలోనికి చూశాడు.



'విజయకుమారి' తమిళ చిత్రంలో టి.ఆర్. రాజకుమారి

ఎవరో(?) షాక్ కొట్టినట్లు ఫీలవుతున్నాడు. ఈమె-'ఆమె' కాదే! పరిచయమైనది కలహా(?).

గోపాలం తెలుసుకున్నాడు, ఆమె శకుంతల కాదని. కాని అసలు రహస్యం అతనికి బోధపడలేదు. అదేగాదు "మరి అనాడు కాఫీ ఇచ్చినది-?"

శకుంతల తల్లి అంది: "నీ సంబంధం గురించి అనుకుంటున్నాం కాదూ! అమ్మాయిని తెమ్మన్నాను కాఫీ. "చెలికత్తె" అని వాళ్ళ స్నేహితురాలు తెచ్చింది. ఆమె శకుంతల క్లాస్‌మేట్ ... ఇద్దరూ పెళ్లికాని(?)... నా ... ఒకరినొకరు వదలరు."

సంభాషణ వింటూ ఆ కన్నెకల్లో(?) కన్నీరు ... సాగుతోంది, పాపం - నారాయణకి కూడా తరువాతే తెల్సింది శేషాద్రి గారి అమ్మాయి శకుంతల అసలు కాదని.

(పెళ్లికి వెళ్ళిన కార్యక్రమం గోపాలం చెంగ పట్టుకొని బ్రతిమాలాడని ... మావాడు రాత్రికి వచ్చిందన్నాడు.)